క్లుప్తంగా

వైద్యశిబిరానికి స్పందన



రోగులను తనిఖీ చేస్తున్న వైద్య సిబ్బంది

నెల్లిమర్ల రూరల్: మండలంలోని చిన బూరాడ పేటలో మిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామానికి చెందిన సుమారు 126 మంది వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఆస్పత్రి వైద్యులు బీపీ, సుగర్, ఈసీజీ, తదితర పరీక్షలు చేపట్టి రోగు లకు ఉచితంగా మందులు అందజేశారు. అనం తరం పలు ఆరోగ్యపరమైన సూచనలు తెలియ జేశారు. కార్యక్రమంలో మిమ్స్ పీఆర్వో రాజమ హంతి ధనుంజయరావు, గ్రామ నాయకుడు బెల్లాన రామారావు, తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల వివరాలు అందించండి

• ఎంపీపీ అంబళ్ల సుధారాణి

నెల్లిమర్ల: మండలంలోని అన్ని గ్రామాలకు సం బంధించిన హౌసింగ్ పెండింగ్ బిల్లుల వివరా లను వెంటనే సంబంధిత సచివాలయ కార్యద ర్శులకు అందించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు ఎంపీపీ అంబళ్ల సుధారాణి సూచిం చారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లా డుతూ, బిల్లులు మంజూరు కాకుండా ఉన్న లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలన్నారు. ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వ హించనున్నట్లు తెలిపారు ఆమె వెంట సౌత్ సెంట్రల్ రైల్వే సలహా మండలి సభ్యుడు అం బళ్ల శ్రీరాములనాయుడు ఉన్నారు.

క్రీడా పోటీలు వాయిదా

విజయనగరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో విజయనగరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించాల్సిన క్రీడా పోటీలు వాయిదా వేసి నట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంజీవరావు శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటన నేపథ్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహిం చాల్సిన పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని అన్ని యాజమాన్యాల పాఠశా లల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపా ధ్యాయులు గమనించాలని కోరారు.

అలరించిన వయోలిన్ కచేరీ



వయోలిన్ కచేరీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విజయనగరం టౌన్: పట్టణంలోని మహారా జా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ఆవర ణలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి మహో త్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి కళాశాల విద్యార్థులతో నిర్వహించిన వయోలిన్ కచేరీ ఆద్యంతం ఆహూతులను అలరించింది. ఎంపీ గాయత్రీ వసంత, పీజీ రాజు, ఎం.క్రాంతికు మార్, జి.పవన్ సంపత్ కార్తీక్ వయోలిన్‌పై.. పి.వెంకటరావు మృదంగంపై సహకరించారు. సహాయ వయోలిన్ అధ్యాపకుడు సీహెచ్ పవ న్‌కుమార్ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. అనంతరం గాత్ర అధ్యాపకురాలు చాగంటి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన గాత్రకచేరీ ఆద్యంతం ఆకట్టుకుంది. వయోలి న్‌పై శ్యామ్ నీలాద్రిరావు, మృదంగంపై ఎస్.రాధాకృష్ణ సహకరించారు. అధిక సం ఖ్యలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆధునిక యుగకర్త 'గురజాడ'



మాట్లాడుతున్న ఆంధ్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ

విజయనగరం అర్బన్: తెలుగు భాషా చరిత్రను ఒక మలుపు తిప్పి సామాన్యుడు మాట్లాడే వాడుక భాషను ఉపయోగించి సరళీకరించిన గురజాడ అప్పారావు ఆధునిక యుగకర్త అని ఆంధ్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురజాడ విజ్ఞాన కేంద్రం, జనవిజ్ఞాన వేదిక సంయుక్త నిర్వహణలో నిర్వహించిన 'గురజాడ సాహిత్యం – సాహితీ సౌరభం' అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలను రూపుమాపడమే కాకుండా ఆధునిక సమాజం లో కనిపించే నవ్యభావాలను వ్యాపింప చేయడానికి తెలుగు సాహిత్యాన్ని ఎంచు కున్నారని చెప్పారు. గురజాడ విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ కె. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎంవీఎన్ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి పి.రమణప్రభాత్, సాహితీ స్రవంతి కన్వీనర్ చీకటి దివాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణే 'జగనన్న ఆరోగ్య సురక్ష' లక్ష్యం

• కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు



భోగాపురం: నందిగాంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్యసిబ్బంది



విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్, ప్రజారోగ్యాధికారులు

విజయనగరం: ప్రజారోగ్య సంరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తోందని విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు అన్నారు. ఈ మేరకు నగరంలో ఆరోగ్య సురక్ష సర్వే ఏ విధంగా జరుగుతుందో శుక్రవారం పరిశీలించారు. గాజుల రేగ, తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సిబ్బంది సర్వే చేసినదీ, లేనిదీ ఆరా తీశారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య విషయాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాజు లరేగలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, రికార్డులు తనిఖీ చేశారు. అదేవిధంగా రింగ్‌రోడ్‌లో ఉన్న ట్రాన్సిట్ స్టేషను పరిశీలించి, అక్కడ నూత నంగా నిర్మితమవుతున్న నిర్మాణాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగ నన్న ఆరోగ్య సురక్ష పథకం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను తెలుసుకొని నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న అనంతరం మెడికల్ క్యాంప్‌లు నిర్వ హించి చికిత్స అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ప్రజారోగ్యాధికారి కొం డపల్లి సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్షతో' పేదలకు భద్రత

భోగాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తో పేదల ఆరోగ్యానికి భద్రత కలుగుతుందని పోలి పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి టి. తిరుపతిస్వామి అన్నారు. మండలంలోని చేపలకంచేరు, ముక్కాం, రెడ్డికంచేరు, రామచంద్రపేట, నందిగాం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్షపై శుక్రవారం ఇంటింట సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి స్వామి మాట్లాడుతూ, ఇంటిలోని వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వాటిని యాప్‌లో అప్ లోడ్ చేస్తున్నామన్నారు. ఏ రోజు వైద్య శిబిరం నిర్వహిస్తామో ఆ తేదీ సమయం కేటాయిస్తూ ముం దుగానే సమాచారాన్ని తెలియజేస్తున్నట్లు తెలి పారు. సర్వేల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వలం టీర్లు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతున్న పారిశుధ్య కార్మికులు

• ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల నిరసన



కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటీయూసీ నేతలు

విజయనగరం : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రంగరాజు, జలగడుగుల కామేష్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు విజయనగరం కార్పొరేషన్ కార్యాలయం ముందు కార్మికులు శుక్రవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ, కార్మికులను పర్మినెంట్ చేసి, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జీపీఎఫ్ ఖాతాలు ఓపెన్ చేయాలని, రూ.పది లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మిక కుటుం బాలకు రూ.5 లక్షల పరిహారం అందించాలని, కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య బీమా వర్తింపజే యాలన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడుకు వినతిపత్రం అందజే శారు. సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల: నిరసన తెలియజేస్తున్న యూనియన్ నాయకులు

పర్మినెంట్ చేయాలి..

నెల్లిమర్ల: మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి బాబూరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 24 వరకు నిరసన బ్యాడ్జీలతో విధులకు హాజరవుతామ న్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిం చకపోతే 25న మున్సిపల్ కార్యాలయం వద్ద ఆం దోళన చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హరిబాబు, శ్రీను, దుర్గారావు, లక్ష్మి పాల్గొన్నారు.

సంగీత, ధ్యాన, నృత్యాలతో ఆధ్యాత్మిక విలువలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

• ఆనందో బ్రహ్మ సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వీఎస్ గోపాలకృష్ణ



మాట్లాడుతున్న ఆనందో బ్రహ్మ సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వీఎస్ గోపాలకృష్ణ

విజయనగరం టౌన్: సంగీతం, ధ్యానం, నృత్యం లతో ఆధ్యాత్మికత విలువలను ప్రజల్లోకి తీసుకువె ళ్లేందుకు గాను పిరమిడ్ స్పిరిట్యువల్ టాబ్లెట్స్ సొసైటీ, పీఎస్ఎస్ఎమ్, ఆనందోబ్రహ్మ యూత్ ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో వర్క్‌షాపులు, సినీ, సంగీత విభావరి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆనందో బ్రహ్మ సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వీఎస్ గోపా లకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక జీఎస్ఆర్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో కార్యక్ర మాల వివరాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విజయ నగరం పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమా లను ప్రతిరోజూ సాయంత్రం నాలుగు గంటల నుంచి పది వరకు నిర్వహిస్తామన్నారు. సమావేశం లో పిరమిడ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు జె.రామా రావు, కార్యక్రమ సీఈఓ తులసి, కనకమహాలక్ష్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల నిరసన



కార్యక్రమంలో మాట్లాడుతున్న జగన్‌మోహనరావు

విజయనగరం పూల్‌బాగ్: మున్సిపల్ కార్మికు లకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎం ప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ. జగన్‌మోహనరావు అన్నారు. శుక్రవారం స్థానిక రాజీవ్‌గాంధీ స్టేడియం వద్ద క్లాప్ వాహన డ్రైవర్లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, మున్సిపల్ కార్మి కులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ విజయవాడ అలంకార్ ధర్నా చౌక్ వద్ద ఈ నెల 21 నుంచి జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా విజయనగరం కార్పొరేషన్ కార్మి కులు సెప్టెంబర్ 22 నుంచి 25 వరకు నిరసన బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని కోరారు. అలాగే 25న కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్పొరేషన్ కార్యదర్శి బి. భాస్కర రావు, నాయకులు రామచంద్రరావు, కృష్ణ, రామారావు, రాఘవ, కుమారి, రమా, లక్ష్మణ రావు, సూరి, చిన్ని, పైడిరాజు పాల్గొన్నారు.

జీపీఎస్‌పై పునరాలోచించాలి

విజయనగరం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ స్కీమ్ స్థానంలో అమలు చేస్తున్న జీపీఎ స్‌పై పునరాలోచన చేయాలని పీఆర్‌టీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీంద్రనా యుడు, డి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రక టన విడుదల చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుకుంటున్న పాత పెన్షన్ స్కీమ్‌నే అమలు చేయాలని కోరారు.

పన్నుల వసూలు వేగవంతం



మాట్లాడుతున్న అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు

• కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు

విజయనగరం: నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలని అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు ఆదేశించారు. శుక్ర వారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి సం బంధించి ఆస్తి పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 30వ తేదీ వరకు పన్ను వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించామ న్నారు. రూ.3.50 కోట్ల మొత్తాన్ని పన్నుల రూపం లో వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇందుకుగాను సచివాలయాల వారీగా లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. గత ఆర్థిక సం వత్సరంలో ఆశించిన స్థాయిలో పన్నుల వసూలు చేయగలిగామని.. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా సిబ్బంది సమన్వయంతో పనిచేసి శతశాతం వసూలు చేయాలని సూచించారు. అంతకుముందు కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొ న్నారు.

పండగపై ప్రచారం చేయాలి

• ప్రచారరథాన్ని ప్రారంభించిన ఆలయ ఈఓ



ప్రచారరథాన్ని ప్రారంభిస్తున్న ఆలయ ఈఓ కేఎల్ సుధారాణి, ట్రస్ట్ బోర్డు సభ్యులు

విజయనగరం టౌన్: సిరులతల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అక్టోబర్ 4వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యం లో పైడితల్లి దీక్షలతో పాటు ప్రధాన ఘట్టమైన తొలేళ్ల ఉత్సవం, సిరిమానోత్సవం, తెప్పోత్సవం, ఉయ్యాల కంబాల ఉత్సవాల విశిష్టతలను వివ రిస్తూ ఊరూరా ప్రచారం చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రచారరథాన్ని ఆలయ ఈఓ కేఎల్ సుధా రాణి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పైడితల్లి దీక్షాపీఠం వ్యవస్థాప కుడు ఆర్.సూర్యపాత్రో ఆధ్వర్యంలో భక్తులు, దీక్షా పరులతో ఉత్తరాంధ్ర అంతటా ప్రచారం నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో సిరిమాను పూజారి బం టుపల్లి వెంకటరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, ఆలయ వేదపండితులు, దాతలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మందుల దుష్ఫలితాలు తెలియజేయాలి



ర్యాలీ చేస్తున్న వైద్య కళాశాల సిబ్బంది

విజయనగరం ఫోర్ట్: మందుల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలను వైద్య కళాశాలలోని ఫార్మాకో విజిలెన్స్ విభాగంలో తెలియజేయాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పద్మలీల వైద్య సిబ్బందికి సూచించారు. ఫార్మాకో విజిలెన్స్ జాతీయ వారోత్సవాలను పురస్కరించుకుని శుక్ర వారం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మందుల వల్ల వచ్చే దుష్ఫలితాలు తెలియజేస్తే వాటిపై పరిశోధన చేయడం జరుగుతుందన్నారు. ఏ రకం మందుల వల్ల ఎలాంటి ఫలితం ఉంటుందన్న విషయం వైద్యులకు తెలియజేస్తామన్నారు. కార్య క్రమంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ సంబంగి అప్పలనాయుడు, డిప్యూటీ సూపరింటెండెంట్‌లు బొత్స సంతోష్, పి.ఎ.ర మణి, ఆర్ఎంఓ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

మత్తుపదార్థాలు, సెల్‌ఫోన్లకు దూరం

• సీఐ వెంకటరావు



విద్యార్థులకు సూచనలు చేస్తున్న వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు

విజయనగరం క్రైమ్: విద్యార్థులు మత్తుపదార్థాలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉం డాలని వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు సూచించారు. శుక్రవారం స్థానిక ఆర్‌కే జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లా డుతూ, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. సెల్‌ఫోన్‌ను అతిగా వినియోగించడం వల్ల విద్యార్థులు చెడుమార్గం పడుతున్నారన్నారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశం చుకుని చక్కగా చదవాలని సూచించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్సై వి. అశోక్‌కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

చోరీపై ఫిర్యాదు



ఎస్సై బాలకృష్ణకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

పూసపాటిరేగ: మండల కేంద్రంలోని శ్మశానవాటికలో దహనసంస్కారాలకు వినియోగించే స్టాండ్ మాయం కావడంపై గ్రామస్తులు శుక్రవారం పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సుమారు లక్ష రూపాయల స్టాండ్‌ను ఎవరో చోరీ చేశారని ఎస్సై జి. బాలకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మహంతి జనార్దనరావు, మహంతి లక్ష్మణరావు, టొంపల సీతారాం, బలబద్రని శ్రీను, ఆకి నానాజీ, ఆకి తాతాజీ, మందపాటి వాసు, పాకలపాటి కిశోర్, ఆకి రాజేష్, మేడా రాం బాబు, తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను విజయవంతం చేయండి



స్వర్ణోత్సవ ప్రచార యాత్రకు స్వాగతం పలికిన జిల్లా యూటీఎఫ్ కార్యవర్గం

• యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్

విజయనగరం అర్బన్: యూటీఎఫ్ ఆవిర్భావ స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఇచ్ఛాపురం నుంచి విజ యవాడ వెళ్తున్న యూటీఎఫ్ స్వర్ణోత్సవ ప్రచార యాత్రకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకుడు డి.రాము సంఘ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూటీఎఫ్ ఆవిర్భవించి 49 సంవత్సరాలు గడిచిం దని.. పలువురు మహనీయుల త్యాగాలతో యూటీఎఫ్ రూపొందిందన్నారు. ఉపాధ్యాయుల హక్కుల సాధనతో పాటు విద్యారంగం అభివృద్ధికి పలు ప్రణాళికలను రూపొందించి సంఘం అమలు చేసిందని గుర్తు చేశారు. సంఘ జిల్లా ప్రధాన కార్య దర్శి జేఏవీఆర్‌కే ఈశ్వరరావు అధ్యక్షునిగా వ్యవహ రించిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు, జిల్లా అధ్యక్షుడు ఎ.రమేష్ పట్నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.విజయగౌరి, జిల్లా సహాయ అధ్యక్షుడు వి.ప్రస న్నకుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరావు, కిలాడ అప్పారావు, తిరుపతినాయుడు, తదితరులు పాల్గొ న్నారు.